# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :107 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 20-06-2024 | పేజీలు:4 వెల: 2.00


## అనారోగ్యంతో శిరీష్ భరద్వాజ్ కన్నుమూత

హైదరాబాద్,జూన్19: నటుడు చిరంజీవి చిన్నకూతురు శ్రీజను ప్రేమించి పెళ్లిచేసుకుని, విడాకులు కూడా ఇచ్చిన శిరీష్ భరద్వాజ్ కన్నుమూశాడు. అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. లంగ్స్ దెబ్బతినడంతో కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి చనిపోయినట్లు తెలుస్తుంది. శిరీష్ భరద్వాజ్ చిరంజీవి చిన్న కుమార్తె శ్రీజను ప్రేమ పెళ్లి చేసుకున్నారు. ఆ సమయంలో పెద్ద వివాదం జరిగింది. వీరి ప్రేమ పెళ్లికి గుర్తుకు వీరికి ఓ కుమార్తె ఉన్నది. కొన్నేళ్ల తర్వాత వీరిద్దరూ విడిపోయారు. విడాకులు తీసుకున్నారు. ఆ సమయంలో శిరీష్ భరద్వాజ్ పెద్ద సంచలనం అయ్యారు. చిరంజీవి చిన్న కుమార్తె శ్రీజకు విడాకులు ఇచ్చిన తర్వాత.. శిరీష్ భరద్వాజ్ మరో పెళ్లి చేసుకున్నారు. 2014లో చిరంజీవి చిన్న కుమార్తెతో విడాకుల తర్వాత.. 2019లో శిరీష్ భరద్వాజ్ హైదరాబాద్ కు చెందిన డాక్టర్ విహనను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. బీజేపీ పార్టీలో చేరారు. ఇప్పటి ప్రధాని మోదీని.. అప్పట్లో గుజరాత్

## 19 రోజులైనా పాఠ్య పుస్తకాలు ఎక్కడ ...



హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు ప్రారంభమై 19 రోజులు అవుతున్నా ఇప్పటి వరకూ పాఠ్యపుస్తకాలు అందించకపోవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ఈ అంశంలో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. ప్రజా పాలన అని ప్రచారం చేసుకునే ఈ ప్రభుత్వానికి విద్య మీద, విద్యార్థుల భవిష్యత్తు మీద ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని అన్నారు. 422 జూనియర్ కాలేజీల్లో లక్షా 60 వేల మంది పేద, బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్నారన్నారు. వారికి నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.రాష్ట్రంలోని కొన్ని జూనియర్ కాలేజీల్లో మొదటి ఏడాది జీరో అడ్మిషన్స్ నమోదవడం పట్ల ప్రభుత్వం దృష్టి సారించి ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు, జూనియర్ కాలేజీల్లో విధులు నిర్వర్తించే 1,654 గెస్ట్ ఫ్యాకల్టీని రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన జూనియర్ కాలేజీల్లో పోస్టులు మంజూరు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ రావు వెల్లడించారు.

రోజు రోజుకీ క్షీణిస్తున్న శాంతి భద్రతలు..

తెలంగాణ రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, హింసాయుత ఘటనలే శాంతిభద్రతలు క్షీణించాయనేందుకు నిదర్శనమని హరీశ్ రావు అన్నారు. 'గడిచిన వారం రోజుల్లో నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో అందరూ చూస్తుండగా సంజీవ్ అనే వ్యక్తిని కర్రలతో కొట్టి చంపారు. హైదరాబాద్ నడిబొడ్డున బాలాపూర్‌లో అందరూ చూస్తుండగా సమీర్ అనే యువకుడిని దారుణంగా పొడిచి చంపారు. పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన మరచిపోక ముందే, మరో దారుణం చేసుకుంది. రక్షించాల్సిన పోలీసే, తోటి మహిళా కానిస్టేబుల్‌ను భక్షించే దుర్ఘటన నిన్న భూపాలపల్లి జిల్లాలో జరగడం అత్యంత హేయమైన చర్య. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రభుత్వం తక్షణం స్పందించి కారకుడైన ఎస్సైపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నా'మని అన్నారు. గత పదేళ్ళలో శాంతిభద్రతలకు చిరునామాగా మారిన తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో భద్రత ప్రశ్నార్థకంగా మారడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇక మీదట ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## డీజీపీ మార్పుపై ఉత్కంఠ! రేసులో ప్రిన్సిపాల్ సెక్రటరీ జితేందర్

హైదరాబాద్, రాష్ట్రంలో డీజీపీని మార్చుతారనే చర్చ జోరుగా సాగుతోంది. నెక్ట్స్ పోలీస్ బాస్ ఎవరనే ఉత్కంఠ పోలీసు వర్గాల్లో మొదలైంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలక్షన్ కమీషన్ బదిలీల్లో డీజీపీగా నియమితులైన రవిగుప్తాకే కొత్త ప్రభుత్వం పూర్తి బాధ్యతలు ఇచ్చింది. ఇటీవల రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పడం, ఎక్కడ చూసినా చైన్‌స్నాచింగ్ ముఠాలు, దోపిడీ గ్యాంగులు హల్‌చల్ చేస్తుండటం, నడిరోడ్డుపై హత్యలు జరుగుతుండటంతో డీజీపీ మార్పు అనివార్యంగా కనిపిస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు డీజీపీని మార్చితే.. డీజీ హోదా కలిగిన జితేందర్ ఐపీఎస్‌కు అవకాశం ఉందని అంటున్నారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్ ఏసీబీని ఓ గాడిలో పెట్టడంతో ఆయన్నే ఏసీబీ డీజీగా కొనసాగిస్తారని చెప్పారు. 1990 బ్యాచ్‌కు చెందిన అంజనీకుమార్ ఇప్పటికే డీజీపీగా చేయడం, అదే బ్యాచ్‌కు చెందిన రవిగుప్త డీజీపీగా కొనసాగడం, 1991వ బ్యాచ్‌కు చెందిన రాజీవ్‌త్రన్ గుండెపోటుతో చనిపోవడంతో 1992వ బ్యాచ్‌కు చెందిన జితేందర్ డీజీపీగా నియమిస్తారనే చర్చ కొనసాగుతోంది. 1993వ బ్యాచ్‌కు చెంది న సందీప్‌శాండిల్యా ఇటీవలి పదవి విరమణ పొందటం, 1994 బ్యాచ్‌కు చెందిన కొత్తకోట శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సీపీగా ఉండగా, సౌమ్యమిశ్రా జైళ్లశాఖ డీజీగా, శివధర్‌రెడ్డి ఇంటెలిజెన్స్ డీజీగా, శిఖాగోయెల్ ఉమెన్ సేఫ్టీ, సెక్యూరిటీ ఫోబ్‌సీసీ



పోలీసు అకాడమీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. వీరికి ఇంకా డీజీపీ హోదా రా సీనియర్, సీవీ ఆనంద్‌కే డీజీపీ అవకాశం ఎక్కువగా ఉన్నట్టు పోలీసు వర్గాలు చెప్తున్నాయి. వీరిద్దరిలో ఎవరినో ఒకరిని డీజీపీగా నియమించినా.. ఈ ఏడాది చివర్లో లేదా వచ్చే ఏడాది త్రైమాసికంలోనే డీజీపీగా శివధర్‌రెడ్డిని నియమిస్తారని సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా 28 మంది ఐపీఎస్‌లను బదిలీ చేసిన ప్రభుత్వం.. వారంలోపే సీనియర్ ఐపీఎస్‌లకు సైతం స్థానచలనం కల్పించనున్నట్టు తెలిసింది.

## ఐఏఎస్ అధికారుల బదిలీపై కొనసాగుతున్న సస్పెన్స్!

హైదరాబాద్,తెలంగాణలో మరికొందరు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసే అంశంపై సర్కారు కసరత్తు చేస్తోంది. ఈసారి కొంతమంది సీనియర్ ఐఏఎస్‌లకు కూడా స్థానచలనం ఉండొచ్చని తెలుస్తోంది. శనివారం 20 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం..10 మంది ఐఏఎస్ అధికారులకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ప్రస్తుతం వీరంతా వెయిటింగ్‌లో ఉన్నారు. వీపీ గౌతమ్, పి.ఉదయ్ కుమార్, పమేలా సత్పతి, భవేశ్ మిశ్రా, యాస్మిన్ బాషా, జి.రవి, హరిచందన దాసరి, ఎస్.వెంకటరావు, త్రిపాఠి, ఆల ప్రియాంకలకు పోస్టింగులు ఇవ్వాల్సి ఉంది. వీరితో పాటు కొంతమంది సీనియర్ అధికారులను కూడా బదిలీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. బీఆర్ఎస్ హయాంలో నియమితులై, ఇప్పటికీ కంటిన్యూ అవుతున్న అధికారులు, ఒకే పోస్టులో దీర్ఘకాలికంగా ఉన్నవారిని బదిలీ చేసే అవకాశాలు ఉన్నాయి.రాష్ట్రంలో అత్యంత కీలకమైన వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖలకు ముఖ్య కార్యదర్శి లేరు. ఇప్పటివరకు ఈ రెండు శాఖలకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న సునీల్ శర్మ మే 31న పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి ఈ పోస్టులో ప్రభుత్వం ఎవరిని నియమించలేదు. కనీసం అదనపు బాధ్యతలను కూడా ఎవరికి అప్పగించలేదు. ఈ బాధ్యతల కోసం రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా కూడా ఈ పోస్టు కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో రాబడి




ఎక్కువగా ఉండే ఈ రెండు శాఖలకు సమర్థుడైన అధికారిని నియమించాల్సిన అవసరం ఉంది. దీంతో ప్రభుత్వం తీవ్రంగానే కసరత్తు చేస్తోంది. సమర్థుడైన సీనియర్ అధికారిని నియమించడంపై దృష్టి పెట్టింది. ఇక రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్, అదనపు సీఈవో లోకేష్‌కుమార్, సంయుక్త సీఈవో సర్ఫరాజ్ అహ్మద్‌లను కూడా ప్రభుత్వంలోకి తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. వీరికి ఎక్కడ పోస్టింగ్ ఇవ్వాలి, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా ఎవరిని ప్రతిపాదించాలన్న అంశంపైనా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే అధికారులకు సంబంధించిన రహస్య నివేదికలు, ఇంటెలిజెన్స్ రిపోర్టులను తెప్పించుకుని పరిశీలిస్తోంది. త్వరలో ఐఏఎస్‌ల బదిలీలు చేపట్టడానికి చర్యలు తీసుకుంటోంది.

## చారిత్రాత్మక నలంద యూనివర్సిటీకి పూర్వ వైభవం..



బీహార్:బీహార్‌లోని రాజ్‌గిర్‌లో చారిత్రక నలంద విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఉదయం నలంద యూనివర్శిటీకి చేరుకున్న మోదీ ముందుగా యూనివర్సిటీలోని అలనాటి వారసత్వాన్ని పరిశీలించారు. ఆ తర్వాత కొత్త క్యాంపస్‌కు చేరుకున్న ప్రధాని అక్కడ బోధి వృక్షాన్ని నాటి నూతన ప్రాంగణాన్ని ప్రారంభించారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, బీహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, సీఎం నితీష్ కుమార్, నలంద యూనివర్సిటీ ఛాన్సలర్ అరవింద్ పనగారియా ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, భూటాన్, బ్రూనై, దారుస్సలాం, కంబోడియా, చైనా, ఇండోనేషియా, లావోస్, మారిషస్, మయన్మార్, న్యూజిలాండ్, పోర్చుగల్, సింగపూర్, దక్షిణ కొరియా, శ్రీలంక, వియత్నాం సహా మొత్తం 17 దేశాల నుండి విదేశీ రాయబారులు కూడా ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వర్శిటీ నిర్మాణానికి 17 దేశాల సహకారం ఉన్నట్లు తెలుస్తోంది. నలందా ప్రాంతాన్ని 2016లో ఐక్యరాజ్యసమితి వారసత్వ సంపదగా గుర్తించింది.వైభవోజ్వల ప్రాచీన భారత చరిత్ర పుటలు తిరగేస్తే, వినిపించే పేర్లు నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాలు. విదేశీయుల దాడుల్లో నలంద విశ్వవిద్యాలయం దెబ్బతిన్నది. అయినా దాని ఆనవాళ్లు మాత్రం ఇప్పటికీ ఉన్నాయి. అలాంటి నలంద విశ్వవిద్యాలయాన్నిఅదేచోట రాజ్‌గిర్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధునాతంగా మళ్లీ నిర్మించింది. నలంద విధ్వంసాన్ని గుర్తు చేస్తూ, జ్వాలలు జ్ఞానాన్ని నాశనం చేయలేవన్నారు ప్రధాని మోదీ.

నలంద అంటే ఒక గుర్తింపు, గౌరవం. నలంద ఒక విలువ, ఒక మంత్రం, ఒక గర్వం, ఒక కథ అన్నారు. పుస్తకాలు అగ్ని జ్వాలల్లో కాలిపోవచ్చు కానీ, అగ్ని జ్వాలలు జ్ఞానాన్ని నాశనం చేయలేవు అనే సత్యాన్ని ప్రకటించేదే నలంద అన్నారు మోదీ.నలంద కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో 17దేశాలకు చెందిన మిషన్ల అధిపతులతోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. 455 ఎకరాల క్యాంపస్‌లో రెండు అకాడమిక్ బ్లాక్‌లను నిర్మించింది. దాదాపు 1749 కోట్లతో ఆధునాతన వర్సిటీని నిర్మించారు. 1900 సీటింగ్ సామర్థ్యంతో 40 తరగతి గదులు, రెండు అకడమిక్ బ్లాక్‌లు, 300 సీట్ల సామర్థ్యంతో రెండు ఆడిటోరియంలు ఏర్పాటు చేశారు. సుమారు 550 మంది విద్యార్థులకు హాస్టల్ వసతి సదుపాయం ఉంది. 2000 మంది వ్యక్తులకు వసతి కల్పించే యాంఫీథియేటర్, ఫ్యాకల్టీ క్లబ్ , స్పోర్ట్స్ కాంప్లెక్స్ వంటి అనేక ఇతర సౌకర్యాలను కూడా నలంద విశ్వవిద్యాలయంలో కల్పించారు. సోలార్ ప్లాంట్లు, తాగునీటి శుద్ధి కర్మాగారాలు, మురుగునీటిని పునర్వినియోగం చేసే నీటి రీసైక్లింగ్ ప్లాంట్, 100 ఎకరాల నీటి వనరులు అనేక ఇతర పర్యావరణ అనుకూల సౌకర్యాలతో క్యాంపస్ ను నిర్మించారు. 2007లో నాటి రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ సూచనతో నలందా యూనివర్శిటీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

## పార్టీకి రాజీనామా చేస్తా.. ఒక్కొక్కడ్నీ నరుకుతా



అనంతపురం:అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి సంచలన ప్రెస్‌మీట్ పెట్టారు. గత ప్రభుత్వంలో పదవులు అనుభవించిన నాయకులకు, అధికారులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఓవైపు బాధతో కన్నీళు ,, జరిగిన అన్యాయంపై ఆవేశం, నష్టాన్ని పూడ్చాలని ఆవేదన ఇలా మొత్తం ప్రెస్‌మీట్ అంతా ఎమోషనల్‌గా సాగింది. గత ప్రభుత్వంలో చాలా మంది అధికారు తనను తన ఫ్యామిలీని చాలా ఇబ్బందులు పెట్టారని జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..."నన్ను వేధించారు. కేసులు పెట్టి జైలుకు పంపించారు. ఈ వాహనాలు కేసుకు సంబంధించి నన్ను, నా కొడుకులను, భార్యనీ, నా కొడలను అర్థరాత్రి వచ్చి అరెస్ట్ చేశారు. ఇన్ని రూట్ బస్సులు ఉన్న వారు ఏపీలో ఎవరు లేరు. మమ్మల్ని దొంగలుగా చూపించారు.""ఇప్పుడు వెళ్ళి బాబును అడిగితే అన్ని చేస్తారు. కానీ నేను అడగను. నన్ను నేను ప్రూవ్ చేసుకుంటా. నా బస్సులను సీజ్ చేసిన ప్రతి అధికారి ఇంటి దగ్గరకు వెళ్ళి కూర్చుంటా. ఫస్ట్ ఎయిడ్ కిట్ లేదని బస్ సీజ్ చేస్తారా?. మీ ఇంటి దగ్గర కూర్చొని నష్ట పరిహారం కట్టించుకుంటా. "ఈ రాష్ట్రాన్ని గబ్బు లేపింది కొంతమంది ఐఏఎస్, ఐపీఎస్‌లని ఆరోపించారు. వ్యవస్థలను కూల్చింది వారనన్నారు. తనకు జరిగిన అన్యాయానికి నష్ట పరిహారం చెల్లించుకుంటే ఒక్కొక్కర్నీ వెంటాడతానన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని భావిస్తే పార్టీకి రాజీనామా చేసి పోరాడాతానన్నారు జేసీ. తనను జరిగిన అన్యాయంపై కన్నీళ్లు పెట్టుకున్నారు చేసి... బస్సుల కొనుగోలు విషయంలో దొంగలని జైలుకు పంపారన్నారు. కావాలనే బస్సులపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆవేదన చెందారు. "బీఎస్-3 వాహనాలు అమ్మినవారు, రిజిస్ట్రేషన్ చేసినవారు ఇంటికి పోయారు. న్యాయం జరగకపోతే కుమారుడు, కోడలు ఎస్పీ కార్యాలయం ముందు నిరహారదీక్ష చేస్తారు. నేను, నా భార్య డీటీసీ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తాం. పేర్ని నానీ... థూ.. నీ బతుకు. నిన్ను వచ్చి కొట్టినా ఎవర్రా దిక్కు. మీ నాన్న ఎంతో మంచోడు. పదిరోజుల్లో నాకు న్యాయం జరగపోతే మీ సంగతి చూస్తా. నేను గడ్డం పెంచింది నా కొడుకు ఎమ్మెల్యేగా గెలవాలనో, చంద్రబాబు సీఎంగా అవ్వాలని కాదు. నా నియోజకవర్గ ప్రజలకు ఎన్నో కష్టాలు పెట్టారు. నరుకుతం అందర్నీ. ఏ మాత్రం వదిలి పెట్టేది లేదు. ఈ విషయం చంద్రబాబు, ప్రభుత్వానికి సంబంధించినది కాదు నా వ్యక్తిగత విషయం. "

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు త్వరలోనే పాలసీ

ఖమ్మం,జూన్19: గడిచిన పదేళ్లలో పత్రిక స్వేచ్ఛను హరించారని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులను గత ప్రభుత్వం విపరీతంగా ఇబ్బందులు పెట్టిందని గుర్తు చేశారు. గతంలో కేసిఆర్ జర్నలిస్టులతో హిప్నాటిజం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రాజశేఖర్ రెడ్డి మాత్రమే జర్నలిస్టులకు మేలు చేశారని చెప్పారు. మార్పు కావాలని ప్రభుత్వాన్ని ఎన్నుకున్న మనమే అన్ని సాధించుకుంటామన్నారు. యుద్ధ ప్రాతిపదికన జర్నలిస్టులకు భూములు స్వాధీనం చేస్తామని తెలిపారు. ఖమ్మంలో జర్నలిస్టులకు రెండు మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని వెల్లడించారు. హెల్త్ కార్డు సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. అమరులైన జర్నలిస్టులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని అన్నారు. జర్నలిస్టులపై దాడుల గురించి నియంత్రణ చట్టం రూపొందిస్తా మని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే కొత్త పాలసీని తీసుకు వస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బుధవారం ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల కీలక పాత్రను పోషించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పడికట్టు పదాలతో సమస్యలు తీరుస్తామంటూ హామీలు ఇచ్చారే గాని ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన రావడానికి జర్నలిస్టులు కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సంబంధించి కోర్టులో కేసు వల్ల ఆగిపోయాయని, ఏడాది క్రితమే ఆ కేసు క్లియర్ అయినా కూడా గత ప్రభుత్వం ఇప్పటివరకు వారికి ఇళ్లస్థలాలను ఇవ్వలేదని విమర్శించారు. త్వరలోనే ఆ స్థలాలను హైదరాబాద్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారం, పది రోజుల్లోనే దానికి సంబంధించిన జీవో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అలాగే హైదరాబాద్లో మిగిలిపోయిన మిగతా జర్నలిస్టులకు, జిల్లాలు,



మండలాల్లో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే ఒక పాలసీని తీసుక వస్తున్నామని చెప్పారు. గతంలో ఖమ్మంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి ఇచ్చిన జీవో ఆగిపోయిందని తెలిపారు. మరొక స్థలాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించామని ఆ ప్రక్రియ వారం రోజుల్లో పూర్తవుతుందని ప్రకటించారు. అక్రిడిటేషన్ల గడువు ఈ నెలాఖరు తో ముగుస్తున్నదని, మరో మూడు మాసాల పాటు గడువు పెంచుతున్నామని దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఒకటి వెలువడనున్నాయని మంత్రి పేర్కొన్నారు. వందకు వంద శాతం జర్నలిస్టులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, హెల్త్ కార్డులకు సంబంధించి, వివిధ రాష్టాల్లో్ ఉన్న పాలసీలను అధ్యయనం చేసి దానికి అనుగుణంగా జర్నలిస్టులకు వైద్యాన్ని అందిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కోసం ఉన్నటువంటి అన్ని రకాల కమిటీలను త్వరలోనే పునరుద్ధ రిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, ఐజేయూ ప్రతినిధులు నరేందర్ రెడ్డి, కే సత్యనారాయణ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో 13 మంది మృతి ..ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియా

హైదరాబాద్,తెలంగాణలో ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికలలో విధుల్లో ఉండగా 13 మంది ఉద్యోగులు మరణించారు.. తాజాగా మరణించిన వారి కుటుంబాలకు ఈసీ ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. రాష్ట్రంలోని 13 మంది ఉద్యోగుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున ఈసీ ఎక్స్ గ్రేషియాను రిలీజ్ చేసింది. మొత్తం రూ.1.95 కోట్లను విడుదల చేస్తూ సీఈవో వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.



## ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం

హైదరాబాద్,రాష్ట్రంలో పెరిగిన పంట మార్పిడి ఆవశ్యకత దృష్ట్యా, తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ,వివిధ ఉద్యాన పంటలలో సూక్ష్మ సేద్యం కొరకు రాయితీలు ఇస్తూ పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. 2023-24 సం.కి గాను 59,261 ఎకరాలు కొత్తగా ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగింది. 2023-24 సం.కి గాను ఆయిల్ పామ్ సాగు పథకం కింద, కేంద్ర ప్రభుత్వం రూ.80.10 కోట్లను విడుదల చేయడం జరిగింది. దీనికి రూ.53.40 కోట్ల రాష్ట్ర వాటా కలుపుకుని మొత్తం రూ.133.50 కోట్లు విడుదల చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగింది. ఈ మొత్తంలో 2023-24 సం.లో కేవలం రూ.32.72 కోట్లు మాత్రమే విడుదల చేయగా, వివిధ కారణాల చేత రూ.100.76 కోట్లు పెండింగ్ లో పెట్టడం జరిగింది. దీని వలన ఉద్యాన శాఖ, రైతులకు మరియు ఆయిల్ పామ్/ డ్రిప్ కంపెనీలకు, సకాలంలో బకాయిలు విడుదల చేయడం వీలుపడలేదు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రి చొరవతో, ముఖ్యమంత్రి రేవంత్ దృష్టిలోకి ఆయిల్ పామ్ రైతుల మరియు కంపెనీల ఇబ్బందులను తీసుకురాగ, పెండింగ్ లో వున్న రూ.100.76 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ మొత్తాన్ని 2-3 రోజులలో ఆయిల్ పామ్ తోటల నిర్వహణ, అంతర పంటల సాగుకు సంబందించిన రాయితీలను, రైతుల ఖాతాలలో జమ చేయుటకు ఉ ద్యానశాఖ చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.ఇదే విధంగా, 2022-23 సం. నుండి విడుదల కావలసివున్న సూక్ష్మ సేద్యానికి సంబంధించి, రూ.55.36 కోట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ఈ మొత్తాన్ని అయిల్ పామ్, ఇతర పంటలలో డ్రిప్ పరికరాలను రైతు పంట పొలంలో అమర్చిన సూక్ష్మ సేద్య కంపనీలకు పెండింగ్ లో ఊన్న బకాయిలుగాను విడుదల చేయడం జరిగింది. బకాయిలు విడుదలైనందువలన 2024-25 సంవత్సరానికి గాను నిర్దేశిరచిన లక్ష్యాన్ని చేరుకొనేవిధంగా రైతులను ఆయిల్ పామ్ చేపట్టుటకు ప్రోత్సహించవలసిందిగా ఉద్యాన అధికారులను మంత్రి ఆదేశించడం జరిగింది.

## జర్నలిస్టుల సమస్యలపై మరో పోరాటం

ఖమ్మం,సమస్యల సాధన కోసం జర్నలిస్టులు మరో పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ పిలుపునిచ్చారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం,క్రిడిటేషన్ల మంజూరు, పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఫండ్, జర్నలిస్టులహెల్త్ కార్డుల సాధన కోసం జర్నలిస్టులు పోరాటం చేయాల్సిందేనని అన్నారు. పోరాడకుండా సమస్యలు పరిష్కారం కావన్నారు. టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం, భద్రాద్రి జిల్లాల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం ఖమ్మంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అల్లం నారాయణ మాట్లాడుతూ... టీజేఎఫ్ ఒక చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ యూనియన్ అని అన్నారు. గతంలో ప్రపంచంలోనే మరే దేశంలోనూ ఇలాంటి చరిత్ర నిర్మించబడలేదని అన్నారు. ఇప్పటివరకు జర్నలిస్టుల స్వేచ్ఛ, అణచివేత నిర్బంధం హక్కుల సాధన కోసం జరిగిన జర్నలిస్టు ఉద్యమాల్ని చూశామనీ, తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచంలోనే మరెక్కడ లేని విధంగా ఒక రాష్ట్ర ప్రజల అస్తిత్వం కోసం పోరు సలిపిన ఘనమైన చరిత్ర టీజేఎఫ్ జర్నలిస్టులదేనని అల్లం నారాయణ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహోన్నతంగా సాగించిన ఉద్యమం టీజేఎఫ్ జర్నలిస్టులకే దక్కుతుందని అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో చలన శీలంగా ఆలోచించి తెలంగాణ రాష్ట్ర వ్యతిరేకుల మధ్య నిర్మించిన ఒక వీరోచిత పోరాట చరిత్ర టీజేఎస్‌దేనని అన్నారు. మన జర్నలిస్టులు ఒక చరిత్ర నిర్మాతలని ఆయన అన్నారు. మన యూనియన్ వెనుక ఒక సుదీర్ఘమైన పోరాట చరిత్ర ఉందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. జర్నలిస్టుల ఉద్యమాల చరిత్రలో పదివేల మందితో ఒక మహాసభ నిర్వహించిన ఘనమైన చరిత్ర మనదేనన్నారు. సభలో పాల్గొన్న 10వేల మంది ప్రజలు కాదని కలం కార్మికులని అంతమంది జర్నలిస్టులతో పోరాడి నిర్మించిన యూనియన్ మనదేనన్నారు. ఢిల్లీలో 2వేల మందితో ధర్నా నిర్వహించి సరికొత్త జర్నలిస్టు ఉద్యమాలకు ఊపిరి ఊదామని అల్లం నారాయణ స్పష్టం చేశారు. ఇంత పెద్ద విజయం సాధించిన యూనియన్ చరిత్ర వెనుక గ్రామీణ ప్రాంత విలేకరులదేప్రధాన పాత్రని అన్నారు. ఒక వైపు తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడుతూనే, మరోవైపు ప్రతిపక్ష పాత్ర పోషించామన్నారు. స్వార్థ ప్రయోజనం కోసం రాష్ట్ర సాధనలో తమ పదవులకు రాజీనామా చేయని నాయకుల ఇండ్ల ముందు ధర్నాలు నిర్వహించి వారిని పదవులకు రాజీనామా చేయించిన చరిత్ర కూడా మనదేనన్నారు. కడుపు కొట్టుకొని మన సమస్యలను వదిలి రాష్ట్ర సమస్యలపై పోరాడిన చరిత్ర ప్రస్తుతం ఢాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, జర్నలిస్ట్ సంక్షేమ నిధి, అక్రిడిటేషన్లు ఈ నాలుగు అంశాలపై మరో చరిత్రకు, మరో పోరాటానికి జర్నలిస్టులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.తాను మీడియా అకాడమీ చైర్మన్‌గా ఉన్న సమయంలో 100 కోట్లతో జర్నలిస్ట్ సంక్షేమ నిధిని ఏర్పాటు చేసుకున్నామని రూ.15 కోట్లతో మీడియా అకాడమీ భవనం నిర్మించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ప్రత్యేకంగా జీవో జారీ చేసి కేటాయించిన 26 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టులకు పంచేంతవరకు ఉద్యమించాల్సిందనని అల్లం నారాయణ అన్నారు. రెండు రోజుల క్రితం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం ఇచ్చి జర్నలిస్టుల పక్షాన కృషిచేసిన ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రత్యేక చొరవను ఈ సందర్భంగా అల్లం నారాయణ కొనియాడారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ రావు మాట్లాడుతూ...కేవలం సమావేశం ఉందని పిలుపునిచ్చిన 24 గంటల వ్యవధిలో ఇంతమందిజర్నలిస్టులను సమావేశపరిచిన ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులను కొనియాడారు. జర్నలిస్టులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మారుతి సాగర్ రావు అన్నారు. ఇండ్ల స్థలాల సాధనకు రాష్ట్ర కమిటీ నుండి వచ్చి ఖమ్మం జిల్లా జర్నలిస్టుల ఉద్యమంలో పాలు పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ అర్బన్ ఈ మూడు ప్రాంతాల్లో ఇండ్ల స్థలాల పంపిణీలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. జీవోలు ఇచ్చి స్థలాలు కేటాయించినా పంపిణీలో నిర్లక్ష్యం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేవలం 16 వేల అక్రిడేషన్లు మాత్రమే ఉంటే తెలంగాణ ఏర్పాటుయిన తర్వాత ఏకంగా 23 వేల అక్రిడేషన్ కార్డులు సాధించుకున్నామని మారుతి సాగర్ రావు గుర్తు చేశారు. డెస్క్ జర్నలిస్టులకు తప్పకుండా అక్రిడిటేషన్‌లు ఉండాల్సిందేనన్నారు. ఢాష్ట్ర నాయకులు రమణకుమార్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా అల్లం నారాయణ జర్నలిస్టు సంక్షేమం కోసం ఎంతో సేవ చేశారని కొనియాడారు. ప్రభుత్వాలు ఏమైనా మీడియా అకాడమి ఢాత్రం స్వతంత్ర వ్యవస్థగా పనిచేయాలని రమణ కుమార్ సూచించారు. యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానంద్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమంలో అల్లం నారాయణ సారథ్యంలో సాధించిన విజయాలు అనిర్వచనీయమన్నారు. కోవిడ్ కష్టకాలంలో జర్నలిస్టులను ఆదుకున్న చరిత్ర మనదేనన్నారు. ఇటీవలకాలంలో ఆరునెలల వ్యవధిలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అందాల్సిన లక్ష రూపాయల సహాయం, కుటుంబ సభ్యులకి అందాల్సిన పింఛన్ గురించి ఖమ్మంలో జరపనున్న మహాసభల సందర్భంగా ఆ యూనియన్ నాయకులు స్పష్టం చేయాల్సిన బాధ్యత ఉందని ఐజేయూ

# స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు



కరీంనగర్,బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ పెద్దలు కరీంనగర్ అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. ఇక్కడ కేబుల్ బ్రిడ్జి ఎందుకు నిర్మించారో అందరికీ తెలుసు అని వివరించారు. లండన్ అందాలని ఆగం చేశారని విరుచుకుపడ్డారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు జరిగాయని గుర్తుచేశారు. జంక్షన్ల పేరుతో అంచనాలు పెంచారని వివరించారు. గతంలో జరిగిన తప్పుల గురించి ఆరా తీస్తున్నామని వెల్లడించారు. విజిలెన్స్ విచారణ జరుగుతోందని.. నివేదిక వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి చేసిన ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి హెచ్చరించారు. తమ ప్రభుత్వం తీసుకునే చర్యలతో మరొకరు తప్పు చేయాలంటేనే భయపడే పరిస్థితి వస్తుందని వివరించారు. కరీంనగర్ అభివృద్ధి తమకు ముఖ్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. డెవపల్ మెంట్ విషయంలో రాజకీయాలకు తావులేదని తేల్చి చెప్పారు. కరీంనగర్ మున్సిపాలిటీ పై సమీక్షా సమావేశం జరిగింది..జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లను నివేదిక తెప్పించుకోవాలని కోరడం జరిగింది.. ఇంజనీరింగ్ విభాగం ,సిఎం అసురెన్స్ ద్వారా 80 పనుల్లో జరిగినటువంటి పనులకు సంబంధించినవి ,ఇంకా ప్రారంభం కానీ పనులు ఒకటే పని కింద 37 కోట్ల ప్రతిపాదన చేసినటువంటి పనుల పై క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై ఎగ్జ్యూటివ్ ఇంజనీర్ స్థాయి నుండి ఆబ్జర్వ్ చేయాలని చెప్పడం జరిగింది.. స్మార్ట్ సిటీ లో భాగంగా అనేక అంశాలు ఉన్నాయి..పట్టణంలో 22 వైఫై హాట్ స్పాట్ లు ఉన్నాయి అవి ప్రజలకు తెలిసేల్ చేయాలన్నారు. టెక్నాలజీ కాంపోనెంట్ కింద 98 కోట్లతో కమాండ్ కంట్రోల్ నుండి 700 సీసీ కెమెరాలు పెట్టడం ,ఆడియోసౌండ్ సిస్టం , టెలివిజన్ ప్రసంటేశన్ ,సెన్సిటివ్ ప్రాంతాల్లో అలారం లాంటి ఏర్పాటు కోసం కేటాయించడం జరిగింది.. సాంకేతికంగా భవిష్యత్ లో ప్రజలు ఉపగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరైనా పేదల భూమిని ఆక్రమించి ఉంటే స్వేచ్ఛగా పిర్యాదు చేసుకోవచ్చు అని చెప్పాం.. ఇది ప్రజాస్వామిక ప్రభుత్వం అక్రమ దారులు ఎవరున్నా చర్యలు ఉంటాయి .అందులో రాజకీయ జోక్యం ఉండకుండా వాతావరణం క్రియేట్ చేశాం..దాని ఫలితాలు కూడా చూశాం..ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమించుకొని అనధికారిక అధికారిక దుర్వినియోగం ద్వారా పర్మిషన్ తీసుకుని భవనాలు నిర్మించిన వారి వివరాలు తీసుకోవాలని చెప్పాం..రెవెన్యూ శాఖ తరుపున ఆర్డీవో గారు ప్రభుత్వ భూముల్లో భవనాలు నిర్మించిన వారి వివరాలు తీసుకోవాలని చెప్పాం..సాంకేతికపరమైన భూమి ప్రభుత్వం అని చెప్పేలా సర్టిఫికెట్ తీసుకొని తరువాత చర్యలు తీసుకోవాలి..అనుమతులు లేని భవన నిర్మాణాల పై సమగ్ర విచారణ చేయాలని ప్రభుత్వం తరుపున జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు.. ఇచ్చారు. శానిటేషన్ లో వెహికిల్ మేనేజ్మెంట్ సిస్టమ్ తదితర అంశాల పై చర్చించడం జరిగింది.. జిల్లా కలెక్టర్ వచ్చే వారం నుండి ప్రతి వారం ఒక విభాగం పై సమీక్ష జరపాలని కోరడం జరిగింది..మున్సిపల్ పనుల్లో పని చేసిన వారు ప్రాధాన్యత ప్రకారం బిల్లులు చెల్లించేలా ఫస్ట్ కం ఫస్ట్ రికార్డు ప్రకారం బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక పద్ధతి ప్రకారం బిల్లులు కేటాయింపు జరుగుతుంది.. నిరంతంగా టాస్క్ ఫోర్స్ సిస్టం ని ఏర్పాటు చేసుకొని మున్సిపల్ కి సంబంధించి ప్రజల గ్రీవెన్స్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఎవరైనా మున్సిపల్ సమస్యలను పరిష్కారం చేసుకునేలా ఉండాలని మంత్రి పొన్నం సూచించారు. వడ్డీలేని రుణాలు 1700 సంఘాలకు ఆన్‌లైన్ లో ట్రాన్స్‌ఫర్ చేయబడ్డాయి.. పట్టణంలో మహిళా శక్తిని బలోపేతం చేస్తాం..భవిష్యత్ లో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మానేరు రివర్ ఫ్రంట్ పేజ్ 1 లో 72 శాతం పనులు పూర్తయ్యాయి.. ఫేజ్ 2 పనులో డ్రైనేజీ సిస్టం ఇంక్లూడ్ చేయడం జరిగింది త్వరగా ప్రారంభించాలి..టూరిజం ప్రాజెక్ట్ ద్వారా అభివృద్ధి చేయాలి.గతంలో 100 కోట్లు నిధులు విడుదల చేశారు.. 30 కోట్లు నిధులు మాత్రమే శాంక్షన్ అయ్యాయి. 5 కోట్లు ఖర్చు అయ్యాయని నివేదిక ఇచ్చారు..త్వరగా ఆ ప్రాజెక్ట్ పూర్తి చేసేలా ముందుకు తీసుకుపోతున్నాం..స్మార్ట్ సిటీ లో భాగంగా ఇందిరా చౌక్ లో కోటి 30 లక్షల బిల్లు ఉంటే 50 లక్షలు అదనంగా ఖర్చు చేశామన్నారు.. అధికారికంగా అనుమతులు తీసుకొని నిర్మించబడ్డ వాటిపై విజిలెన్స్ ఎంక్వరి జరుగుతుంది.. త్వరలోనే అడిషనల్ కలెక్టర్ నేతృత్వంలో విజిలెన్స్ ఎంక్వైరీ జరుగుతుంది..తప్పుల దొర్లుతున్న వద్ద చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. గతంలో పట్టణంలో పోలిసులు ,రెవెన్యూ ,మున్సిపల్ ఫ్రీ సిగ్నల్ లాగ ఉండాలని అనుకున్నాంతరువాత సిగ్నల్ లు ఏర్పాటు చేశారు . అయినప్పటికీ 6 ప్రాంతాల్లో మాత్రమే సిగ్నల్ నడుస్తున్నాయి..కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఇతర కార్పొరేషన్ లలో ఓ విధాన పరమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది.. మున్సిపల్ పరిణితి ,పని విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తము. పట్టణంలో ఏ తప్పు జరిగిన పై వాళ్ల దృష్టికి తీసుకురండి..ఇంజనీరింగ్ ,టౌన్ ప్లానింగ్, శానిటేషన్ ,డ్రింకింగ్ , మహిళా సంఘాల బలోపేతం ,రెవెన్యూ లో ఆదాయం తక్కువ అవుతుంది ఖర్చు ఎక్కువ అవుతుంది.. పెద్ద పెద్ద సంస్థల నుండి వ్యవస్థల నుండి రావాల్సిన పన్నులు వసూలు చేయాలని కోరారు. చాలా కాలంగా పని చేస్తున్న వారందరిపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతాము..తప్పు చేసిన అధికారులపై చర్యలు తప్పవు..విజిలెన్స్ విచారణ జరుగుతుంది.. సిఎం అస్యూరెన్స్ కింద 132కోట్లు శాంక్షన్ అయ్యాయి.. 60 కోట్ల పనులు పూర్తయ్యాయి..కొన్ని పెండింగ్ ఉన్నాయి .ప్రభుత్వాలు మారగానే పద్ధతులు మారవు..గతం కన్నా ఎక్కువ నిధులే తీసుకొస్తాం..కేబుల్ బ్రిడ్జి ఎందుకు వచ్చిందో ఎన్ని వాహనాలు ప్రయాణం చేస్తున్నాయో మీకు తెలుసు..అర్బన్ ట్రాఫిక్ విధానంపై సమీక్షా చేస్తాం..రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై చర్యలు చేపడతాం..హాస్పటల్ మిద త్వరలోనే రివ్యూ ఉంది..వర్ష కాలం వస్తుండడంతో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి..మున్సిపల్ గౌరవం పెరగడానికి ఎవరు ఎలాంటి సలహాలు అయినా ఇవ్వచ్చని మంత్రి అన్నారు. కలెక్టర్ తదితర అధికారులు సమిక్షలో పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌కు జూపార్క్ తరలింపు! మళ్లీ తెరపైకి దశాబ్దాల ప్రతిపాదనలు




హైదరాబాద్, హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ షాద్‌నగర్ సమీపంలోని కమ్మదనం ఫారెస్ట్ బ్లాక్‌కు తరలిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. 1980 నుంచి ఇలాంటి ప్రతిపాదనలు ఉన్నా..2010లో అమలు చేస్తారని ప్రచారం జరిగినా అదిసాధ్యం కాలేదు. తాజాగా ఇదే అంశం మళ్లీ తెరమీదికి రావడం చర్చనీయాంశమైంది. నెహ్రూ జూలాజికల్ పార్ పబ్లిక్ గార్డెన్స్ నుంచి పూర్వపు జూ ఎన్‌క్లోజర్‌లను మార్చిన తర్వాత 1963లో బహదూర్‌పురాలో ఉంది. 380 ఎకరాల విస్తీర్ణంలో ఈ జూక్ అపుడు హైదరాబాద్ వెలుపల ఉన్నా ఇప్పుడు నగరంలో అంతర్భాగంగా మారింది. ధ్వని, వాయుకాలుష్యంతో పాటు భారీ వర్షాల సమయంలో మీర్‌ఆలం ట్యాంక్ నుంచి వరదనీరు జంతుప్రదర్శనశాలలో కొంత ముంచెత్తిన సందర్భాలు ఉన్నాయి.ఇదే వరదలు, వాయు, శబ్దకాలుష్యాన్ని కారణంగా చూపుతూ జూపార్క్‌ను షాద్‌నగర్‌లోని కమ్మదనం ఫారెస్టుకు తరలిస్తున్నారని.. దీని వెనుక వ్యాపారమే ఎజెండాగా ఉందని పర్యావరణవేత్తలు ఆరోపిస్తున్నారు. షాద్‌నగర్‌కు 3 దూరంలో ఉన్న ఈ ప్రాంతంలోని అధికారులు ఇప్పటికే సర్వే నిర్వహించారు. షాద్‌నగర్ రికార్డుల ప్రకారం హైదరాబాద్‌కు 45 జిల్లాలో దూరంలో మహబూబ్‌నగర్‌లో ఉన్న కమ్మదనం రిజర్వ్ ఫారెస్ట్ 824 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇది నగరానికి దూరంగా ఉన్నందున కాలుష్యం లేకుండాజంతుప్రదర్శనశాలకు అనుకూలంగా ఉంటుందని అంటున్నారు.ప్రస్తుతం మీర్ ఆలం చెరువు సమీపంలో హైదరాబాద్ జూపార్క్ విస్తరించి ఉన్న సుమారు 300 ఎకరాల భూమిపై ఓల్డ్‌సిటీలోని రియల్టర్లు ఆసక్తిగా ఉన్నట్టు ప్రచారం. మీర్ ఆలం ట్యాంక్ చుట్టూ ఉన్న భూమిని జంతుప్రదర్శనశాలను కమ్మదనంకు మార్చిన తర్వాత నివాసం, వాణిజ్య ప్రాంతంగా మార్చే ఆలోచన ఉన్నట్టు ప్రచారం ఉంది. జూ ప్రాంతంలో దుకాణాలు ఏర్పాటు చేసేందుకు బిల్డర్లు కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రణాళికను అమలు చేస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మాత్రమే ప్రయోజనం కలుగుతుందని పర్యావరణవేత్తలు మండిపడుతున్నారు.నగరానికి 45 కి.మీ దూరానికి తరలిస్తే సందర్శకుల రద్దీ తగ్గుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు మురుగునీటి శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేయాలని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సహాయం చేసే విధంగా జూపార్క్‌ను నగర సరిహద్దులకు తరలిస్తే పర్యావరణం మరింత దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ ప్రతిపాదన వచ్చిందని, ఆ ప్రతిపాదనలను నిలిపివేసినట్లు భావించామని, తిరిగి ఆ ప్రణాళికను పునరుద్ధరించే ప్రయత్నం చేస్తే పర్యావరణవేత్తలు వ్యతిరేకిస్తున్నారు.

### జూపార్క్ తరలింపు సాధ్యమేనా?

జూపార్క్ తరలింపుపై రైల్వేశాఖ సీనియర్ అధికారి ఒకరు విన్నవించారు.. ఈ ఊహాగానాలన్నీ పుకార్లు మాత్రమేనని కొట్టిపారేశారు. జూను తరలించడం ఆచరణాత్మకంగా చాలా సవాలుతో కూడుకున్నదని చెప్పారు. మూడు దశాబ్దాలుగా ఇలాంటి పుకార్లు వినిపిస్తున్నాయి. జూ తరలింపులో మొదటగా పునరావాసం కోసం సెంట్రల్ జూ అథారిటీ నుంచి అనుమతి పొందాలని, కొత్త స్థలంలో జంతుప్రదర్శనశాలను స్థాపించడానికి అదే పరిమాణంలో భూమిని గుర్తించాలని సదరు అధికారి తెలిపారు. ఇంకా, పునరావాసం చాలా ఖర్చుతో కూడుకున్నదని అన్నారు. ఒక టైగర్ ఎన్‌క్లోజర్‌ను ఏర్పాటు చేయడానికి దాదాపు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు ఖర్చు అవుతుందని చెప్పారు. ఇది కాకుండా, పులుల ఆవాసాల సృష్టికి కనీసం ఐదు సంవత్సరాల సమయం పడుతుందని అన్నారు. ఈ అంశాల నిల్వ తీసుకుంటే, ఇది చాలా సవాలుగా ఉంటుందని అధికారి తెలిపారు.

# గంజాయి నిర్మూలనకు వందరోజుల ప్రణాళిక

విశాఖపట్నం, గంజాయి నిర్మూలనకు విశాఖ పోలీస్ అధికారులు వందరోజుల ప్రణాళిక సిద్ధం చేశారు. ఏపీ హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత ఆదేశాలతో, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఉత్తర్వుల తో విశాఖ జిల్లా పోలీసులు గంజాయి రవాణాపై అలెర్ట్ అయ్యారు.

గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతామని విశాఖ వెస్ట్ జోన్ డీసీపీ మోకా సత్తిబాబు హెచ్చరించారు. విశాఖ డీసీపీ కార్యాలయంలో మోకా సత్తిబాబు మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ఇక నుండి జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ పై తనిఖీలు నిర్వహించి, మాదక రహిత కేంద్రంగా విశాఖ జిల్లాను ఉంచుతామని ఉద్ఘాటించారు. 24 గంటలు పెందుర్తి సరిపిల్లి వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. కళాశాలలో తనిఖీలు నిర్వహించి, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యార్థులకు మానసిక వైద్యులతో, తరగతులు నిర్వహిస్తామని అన్నారు. గతంలో కూరగాయల మాటన గంజాయి తరలింపును దృష్టిలో పెట్టుకొని ట్రాన్స్‌ఫోర్ట్ వాహనాలపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. గరంలో ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో 5 నుంచి 10 ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ డ్రగ్స్ మాఫియాను 100 రోజుల్లో గంజాయి వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. గంజాయి వినియోగంపై ఎవరైనా సమాచారం ఇస్తే, వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు, పోలీసు శాఖ నుంచి వారికి పారితోషికం ఇస్తామని విశాఖ వెస్ట్ జోన్ డీసీపీ మోకా సత్తిబాబు పేర్కొన్నారు.

# ఇక పకడ్బందీగా రేషన్ పంపిణీ

అమరావతి, తెలుగుదేశం నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేదలకు ఇచ్చే రేషన్‌ను ఇక మరింత పకడ్బందీగా చేయాలని ఆలోచిస్తోంది. అధికారంలోకి వచ్చి రాగానే తెల్లరేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు కందిపప్పు, పంచదార ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. వైఎస్ జగన్ ప్రభుత్వం ఏడాది నుంచి కందిపప్పు పంపిణీని నిలిపివేసింది. ఈ విషయం తెలుసుకున్న చంద్రబాబు ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి కందిపప్పుతో పాటు పంచదార సరఫరా చేయాలని భావిస్తోంది. కందిపప్పును వైసీపీ ప్రభుత్వం నిలిపివేయడంతో సామాన్యులు ఏడాది నుంచి బహిరంగ మార్కెట్లలో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. తమ ప్రభుత్వం పేదలు, లబ్దిదారులతో పాటు అన్ని వర్గాల వారికి సంక్షేమంతో పాటు అభివృద్ధిపై దృష్టి పెట్టనుందని చంద్రబాబు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేషన్ షాపుల ద్వారా కందిపప్పు ఇవ్వడం లేదని ఆరోపణలు వచ్చాయి. మార్కెట్‌లో దరలు పెరిగినందను పేదలకు అందుబాటులో నిత్యావసరాలు తీసుకుని వచ్చే క్రమంలో మరిన్ని సరుకులు అందించే ఆలోచన చేస్తున్నారు. ఇందుకు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. సత్వరమే సరఫరా మొదలుపెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశాలతో పౌరసరఫరాల శాఖ అధికారులు కదిలారు. కందిపప్పును కొనుగోలు చేసి ఎంఎల్ఎస్ పాయింట్లకు తరలిస్తున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి బియ్యం, కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్లు, పంచదారను రేషన్ షాపులకు సరఫరా చేయాల్సి ఉంది. జులై 1వ తేదీ నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు కందిపప్పు, పంచదారను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ లోకి వచ్చిన కందిపప్పు, చక్కెరతో పాటు అక్కడి సరుకుల నాణ్యతను అధికారులు పరిశీలిస్తున్నారు. పీ ఆహార, పౌరసరఫరాలశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాదెండ్ల మనోహర్ రెండు రోజుల కిందట తెనాలిలో తనిఖీలు చేపట్టారు. అంగన్‌వాడీలకు ఇచ్చే కందిపప్పు, నూనెతో పాటు వైట్ రేషన్ కార్డుదారులకు ఇచ్చే పంచదారలో ఎక్కడ చూసిన తక్కువ తూకంతో సరుకులు పంపిణీ జరుగుతోందని గుర్తించారు. కందిపప్పు, నూనె అయితే 50 నుంచి 100 గ్రాములు తక్కువ ఉందని నిల్వ గోదాములను తనిఖీ చేసినప్పుడు వెల్లడైంది. అనంతరం మంగళగిరిలోనూ మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీలు చేయించారు. అక్కడ సైతం నిర్దేశిత పరిమాణం కంటే తక్కువ తూకంతో పంపిణీ జరుగుతున్నట్లు తేలింది. ఈ క్రమంలో ఏపీ వ్యాప్తంగా కందిపప్పు, పంచదార, నూనె ప్యాకెట్ల పంపిణీ నిలిపేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించడం తెలిసిందే. ఈ అవకతవకలు జరగడానికి కారణాలపై రెండు రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఈ నెల రేషన్ లో సరుకుల జాబితాను సిద్దం చేయబోతున్నారు.

## తిరుమలల పవిత్రతో పాటు ఆధ్యాత్మికత

తిరుమల,కేవలం వ్యాపారసూత్రంతో గత ఐదేళ్లుగా సాగిన తిరుమ వ్యవహారాలను ఇక పూర్తి ఆధ్యాత్మికత కొనసాగించేందుకు కసరత్తు మొదలయ్యింది. ఇవో నియామకంతో మెల్లగా అటువైపు సిఎం చంద్రబాబు దృష్టి సారించారు. టీటీడీ.. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇక నుంచి కొండపై వసతులు, దర్శనం అన్నీ ఆధ్యాత్మికతను జోడించేలా ఉండబోతున్నాని తెలుస్తోంది. అవకాశం ఉన్న చోట మార్పులు చేపట్టి, శ్రీవారి దర్శనం భక్తుడికి జీవితాంతం గుర్తుండిపోయేలా చేయాలని టీడీపీ భావిస్తోంది. కొత్త ఈవో శ్యామల రావు లక్ష్యం ఇదేనని కూడా స్పష్టం అవుతోంది. టీటీడీలో ప్రక్షాళన షురూ అంటున్న ప్రభుత్వం ముందు సమస్యలు, సవాళ్లు ఏంటన్న దానిపై దృష్టి పెట్టింది. గత ప్రభుత్వ హయంలో అమలైన విధానాలను కొనసాగించాలా వద్దా అన్నదానిపై ఫోకస్ పెట్టింది. వీఐపీ బ్రేక్ దర్శనం విషయంలో పాత విధానం అమలుకే మొగ్గు చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బ్రేక్ దర్శనం కొనసాగుతోంది. ఈ విధానంతో శ్రీవారి సర్వదర్శనం చేసుకునే సామాన్య భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న విమర్శలకు చెక్ పెట్టాలని భావిస్తోంది. దీంతో పాత విధానం మేలని శ్రీవారి నైవేద్య సమయంలోపే విఐపి బ్రేక్ దర్శనాలను ముగించాలని టీటీడీ భావిస్తోంది.మరోవైపు సామాన్య భక్తులు వసతి గదులు పొందేలా చర్యలు చేపట్టాలని ప్రయత్నిస్తోంది. అందుబాటులో ఉన్న 7800 అతిథి గృహాలతో పాటు పిలిగ్రీం ఎమ్యూనిటీ సెంటర్లను అందుబాటులో తీసుకురావాలని ఆలోచిస్తోంది. నడక మార్గంలో దివ్య దర్శనం టోకెన్లు అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచనలో ఉన్న టీటీడీ సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తోంది. అన్న ప్రసాదం, లడ్డూల నాణ్యత, తిరుమలలో పచ్చదనం, పారిశుద్ధ్యం వంటి అంశాలను టాప్ ప్రియారిటీ గా తీసుకుంది.మొదటి రోజు నుంచే ప్రక్షాళన ప్రారంభమైంతా. పవిత్ర పుణ్యక్షేత్రంలో రాజకీయం కుదరదు. తిరుమలలో గోవింద నామస్మరణనే మార్మోగాలి.. ఇవీ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు చేపట్టే ముందు తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు సాకారం కాబోతున్నాయి. అందుకు తగ్గట్టుగానే చర్యలు చేపట్టిన ఏపీ ప్రభుత్వం.. టీటీడీ ఈఓ బాధ్యతలను సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామలరావుకు అప్పగించింది. శ్యామలరావు సైతం వెంటనే రంగంలోకి దిగారు. ముందు తిరుమలలో వరాహస్వామికి ప్రత్యేక పూజలు చేసి, ఆ తరువాత శ్రీవారిని దర్శించుకున్నారు. ఈఓగా బాధ్యతలు తీసుకున్న శ్యామల రావు తన ముందున్న లక్ష్యాలు, సవాళ్లను వివరించారు. తిరుమల క్షేత్రం హిందువులకు ఎంతో పవిత్రమైనది, ఇలాంటి క్షేత్రానికి ఈఓగా రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. తిరుమల యాత్ర భక్తులకు జీవితాంతం గుర్తుండి పోయేలా చేస్తామన్న ఈఓ.. ప్రతీ విషయం పారదర్శకంగా, బాధ్యతాయుతంగా ఉండేలా చూస్తామంటున్నారు. ఈఓగా బాధ్యతలు తీసుకున్న మరుక్షణమే తిరుమలలో తనిఖీలు చేపట్టారు. సమూల మార్పులు లక్ష్యంగా రంగంలోకి దిగిన ఈఓ సర్వదర్శనం క్యూలైన్లను పరిశీలించారు. నందకం గెస్ట్ హౌస్ నుంచి శిలాతోరణం ద్వారా నారాయణగిరి షెడ్ల వరకు నడిచి వెళ్తూ భక్తులతో మాట్లాడారు. భక్తుల సౌకర్యాలపై ఆరా తీశారు. పారిశుద్ధ్యం పట్ల అసహనం వ్యక్తం చేసిన ఈఓ ఇద్దరు శానిటరీ ఉద్యోగులకు మెమోలు జారీ చేశారు. తాగునీరు పరిశుభ్రంగా లేకపోవడంపైన అసంతృప్తి వ్యక్తం చేశారు.

## యాదాద్రిలో తిరిగి గిరిప్రదక్షిణ

యాదగిరిగుట్ట,యాదగిరి గుట్టలో గిరి ప్రదక్షిణకు ఉన్న డిమాండ్‌తో మళ్లీ దానిని ప్రవేశ పెట్టే ఆలోచనలో ఆలయ అధికారులు ఉన్నారు. ఈ దివ్యక్షేత్రాన్ని దేశంలోని ఇతర దివ్యక్షేత్రాల్లోని మరే ఆలయానికీ తీసిపోని రీతిలో వివిధ శిల్పకళా శైలుల వైభవం ఒకేచోట భక్తులకు కనువిందు చేసేలా అత్యంత అపురూపంగా పునర్నిర్మించారు. ఆలయ ఆలయ పునర్ నిర్మాణంతో గిరి ప్రదక్షణ చేసేందుకు భక్తులకు ఇబ్బందికరంగా మారింది. ఇటీవల రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడగానే యాదగిరిగుట్టలో ఉన్న పాత ఆచారాలను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది. గిరి ప్రదక్షిణ అనగానే మనకు గుర్తుకువచ్చేది 14 కిలోమీటర్ల అరుణాచల గిరిప్రదక్షిణ. మహిమాన్విత స్వయంభు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని భక్తులు గిరిప్రదక్షిణ చేసుకొని స్వామివారిని దర్శించుకోవడం ఏళ్లుగా సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ యాదాద్రి గిరి ప్రదక్షణకు కూడా అధికారులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

# అసలు రైతులను గుర్తించే పనిలో ప్రభుత్వం



హైదరాబాద్, రైతుభరోసా మాదిరే రుతు రుణమాఫీకి కూడా విధివిధానాలు రాబోతున్నాయి. ఇందుకు పేదరికమే గీటురాయి కానుంది. అసలుసిసలు రైతులను గుర్తించబోతున్నారు. మోతుబరి రైతుల రుణాలను లెక్కలోకి తీసుకోవద్దన్న సూచనలు వచ్చాయి. దీంతో కేవతం వ్యవసాయం కోసం రుణాలు తీసుకున్న బక్కరైతులకే లబ్ది చేరూర్చేలా రుణమాఫీని చేయబోతునట్లు సమాచారం.'పీఎం కిసాన్' పథకంలో ఉన్న నిబంధనలనూ రుణమాఫీలో అమలుచేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై దాదాపు తుది నిర్ణయానికి వచ్చినట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది.దీని ప్రకారం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఆదాయ పన్ను కడుతున్న వారికి రుణమాఫీ అందేందుకు అవకాశం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, మిగతా చిన్న ఉద్యోగస్తులు కూడా వివిధ అవసరాల నిమిత్తం ఆదాయ పన్ను రిటర్నులు దాఖలు చేస్తున్నారన్న అంశం తెరమీదకు వచ్చింది. రిటర్నులు దాఖలు చేశారన్న కారణంతో ఆ రైతులను మాఫీ నుంచి మినహాయించే అవకాశాలు లేవని, ఆదాయ పన్ను కడుతున్న వారినే మినహాయించే ఆలోచన ఉందని తెలుస్తోంది. ఆ మేరకు ఐటీ రిటర్నులు దాఖలుచేస్తున్న చిన్న రైతులకు, చిన్న ఉద్యోగస్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ÷ఖటన్నింటిపై ఏంచేయాలనేదానిపై 4రోజుల్లో మంత్రివర్గ సమావేశం నిర్వహించి రుణమాఫీ అమలుకు తీసుకోవాల్సిన విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేయనుంది. రైతులకు రుణమాఫీని తొలి ఏకాదశి, అంటే జూలై 17న మొదలుపెట్టనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. రుణమాఫీ పక్రియను జూలైలోనే ప్రారంభిస్తే అప్పటికే వ్యవసాయ పనులు ముమ్మరమై పెట్టుబడి అవసరమైన రైతులకు మళ్లీ రుణం తీసుకునేందుకు అవకాశం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. జూలైలో ప్రారంభించి ఆగస్టు వరకు మొత్తం 3 విడతల్లో ఈ పక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ప్రభుత్వం ఆశించిన స్థాయిలో నిధుల సమీకరణ కొలిక్కివస్తుండటంతో.. అన్నదాతలకు హామీనిచ్చిన ఆగస్టు 15 వరకు కాకుండా.. ఒక నెల ముందుగానే పక్రియను ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు పీఎం కిసాన్‌లో అమలుచేస్తున్న నిబంధనలను రుణమాఫీకి కూడా వర్తింపజేసినా ఈ పథకం కోసం రూ.25వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. రుణమాఫీకి అర్హులైన కుటుంబాలను గుర్తించేందుకు భూమి పాస్‌బుక్, రేషన్ కార్డు, ఆధార్‌కార్డులతో పాటు బ్యాంకుల ఖాతాలను ప్రామాణికంగా తీసుకుంటారు. అదే విధంగా ఈ పక్రియ మొత్తం పూర్తయ్యేవరకు రైతులకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే పరిష్కరించేందుకు వీలుగా ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్‌ను కూడా ఏర్పాటుచేయనున్నారు. ఈ క్రమంలో అసలు రైతులను కూడా గుర్తించి రికార్డులు నమోదు చేయనున్నారు. రుణాలను తీసుకుని ఏయే పంటలు వేశారన్నది కూడా లెక్కలోకి రానుంది.

# మండలి ఛైర్మన్‌గా గుత్తాను తొలగించే ఎత్తులు



హైదరాబాద్,ఎన్నికల హడావిడి ముగియడంతో ఇక రాజకీయ ఎత్తులు,పైఎత్తులకు తెలరలేవనుంది. ఎవరు ఎటువైపు ఉంటారన్నది తేలనుంది. మొత్తంగా బిఆర్‌ఎస్ రాజకీయంగా భారీ మూల్యాన్ని చెల్లించుకుంటుందనడంలో సందేహం లేదు. మరో ఐదేళ్ల వరకు బిఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. అప్పటి వరకు కేసులు, అవినీతి వ్యవహారాలతో బిఆర్‌ఎస్ మరింతగా మూల్యం చెల్లలించుకో తప్పదు. ఈ క్రమంలో బిజెపి, అధికార కాంగ్రెస్‌ల మధ్యనే రాజకీయం నడవనుంది. అలాగే శాసన మండలిలో తమ బలాన్ని పెంచుకునేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌కు సన్నద్ధమవుతోందన్న ప్రచారం వినిపిస్తోంది. ఈ క్రమంలో మండలి ఛైర్మన్ గుతాపై బీఆర్‌ఎస్ పెట్టడం ద్వారా పట్టు సాధించాలని బిఆర్‌ఎస్ ప్రతివ్యూహాలు పన్నుతోంది. అవిశ్వాస తీర్మానం, దీన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ అనుసరించనున్న వ్యూహాలు.. తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారనున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ మధ్య పట్టు కోసం తెలంగాణ శాసన మండలి వేదికకానుందనడంలో సందేహం లేదు. ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్‌ఎస్ అధిష్టానం రెడీ అవుతోందని తెలుస్తోంది. ఇకపోతే మండలి ఛైర్మన్ గుత్తా సహా మెజార్టీ ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం కూడా ఉంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పోల్చితే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగలడంతో మండలిలో పట్టుకు కాంగ్రెస్ వ్యూహాలు పన్నుతున్నట్లు సమాచారం. అధికార కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉంటున్న శాసన మండలి ఛైర్మన్ గుత్తాకు వ్యతిరేకంగా అవిశ్వాసం నెగ్గితే రాజకీయంగా పైచేయి చాటుకోవచ్చని బీఆర్‌ఎస్ అధిష్టానం వ్యూహాలు పన్నుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలోరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవిశ్వాస తీర్మానాలతో స్థానిక సంస్థలను అన్నింటిని కైవసం చేసుకుం టోంది. అసెంబ్లీ ఎన్నికలు విజయ దుందిభీ మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా గట్టి పట్టునే సాధించింది. మరోవైపు బీఆర్‌ఎస్ కు ఒక్క సీటు కూడా రాకుండా కాంగ్రెస్ ఖంగు తినిపించింది. శాసనసభలో బలం లేకపోయినా.. పెద్దల సభ శాసనమండలిలో ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని బిఆర్‌ఎస్ భావిస్తోంది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్, బిజెపిల వైపు గోడ దూకేందుకు సిద్ధమవుతున్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉండడం, పార్లమెంట్ ఎన్నికల టైంలో సుఖేందర్ రెడ్డి కొడుకు అమిత్ రెడ్డి కాంగ్రెస్ చేరడాన్ని బీఆర్‌ఎస్ జీర్ణించుకోలేకపోతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలవేళ బీఆర్‌ఎస్‌లోని గుత్తా అనుచరులు మొత్తం గంపగుత్తగా కాంగ్రెస్ చేరారు. తొలుత అమిత్ రెడ్డి నల్గొండ, భువనగిరి నియోజకవర్గాల నుంచి బీఆర్‌ఎస్ ఎంపీ టికెట్ ఆశించగా.. ఉమ్మడి జిల్లాకు చెందిన పార్టీ మాజీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించారు. ఈ విషయాన్ని బీఆర్‌ఎస్ పెద్దలకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సుఖేందర్ రెడ్డి.. కేసీఆర్, బీఆర్‌ఎస్‌పై ఫైర్ అయ్యారు. కేసీఆర్ చెప్పుడు మాటలు వినడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలయ్యామని ఎంపీ ఎన్నికల సమయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ పరిణామాల నేపథ్యంలో సుఖేందర్ రెడ్డిని ఛైర్మన్ పదవి నుంచి దింపాలని బీఆర్‌ఎస్ భావిస్తున్నట్లు సమాచారం. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌లో నెగ్గడం ద్వారా అధికార కాంగ్రెస్‌ను ఇరకాటంలో పడేయవచ్చునే చర్చ బీఆర్‌ఎస్ వర్గాల్లో జరుగుతోంది. గుత్తాపై అవిశ్వాస తీర్మానంలో నెగ్గితే ఓ రకంగా రేవంత్ రెడ్డి దూకుడుకు చెక్ పెట్టినట్టేనని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి..తెలంగాణ శాసన మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40 కాగా, ప్రస్తుతం రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ రెండు మినహాయిస్తే ప్రస్తుతం మండలిలో 38 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. మండలి ఛైర్మన్ పదవి నుంచి దింపడానికి మొత్తం సభ్యుల్లో 2/3 వంతు మెజార్టీ ఉండాలి. ప్రస్తుతం 27 మంది సభ్యులు అవిశ్వాసానికి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతం బీఆర్‌ఎస్ పక్షాన 31 మంది ఎమ్మెల్సీలు ఉన్నట్టు మండలి రికార్డులు చెప్తున్నాయి. కానీ దామోదర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీగా గెలిచారు. ఛైర్మన్ సుఖేందర్ రెడ్డితో కలిపితే కాంగ్రెస్ సంఖ్య ఆరుకు పెరిగింది. వీరిని మినహాయిస్తే బీఆర్‌ఎస్ తరఫున 26 మంది ఉంటారు. ఎంఐఎంకు ఇద్దరు ఎమ్మెల్సీలు ఉండగా, బీజేపీకి ఒకరు ఉన్నారు. టీచర్ ఎమ్మెల్సీలు ఇద్దరు ఓటింగ్‌కు దూరంగా ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి శాసనసభలో తిరుగులేని బలం ఉన్నా.. మండలిలో మాత్రం బీఆర్‌ఎస్ పార్టీదే పైచేయిగా ఉంది. పలు కీలక బిల్లుల ఆమోదం, ఇతర అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అడ్డంకిగా మారే పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శాసనమండలిలో 'ఆపరేషన్ ఆకర్ష కు సిద్ధమవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. రాష్ట్రం ఏర్పడినపుడు శాసనసభలో బీఆర్‌ఎస్ కు తిరుగులేని బలం ఉన్నా.. శాసన మండలిలో మాత్రం కాంగ్రెస్‌దే ఆధిపత్యం ఉండేది. అప్పట్లో.. అధికార బీఆర్‌ఎస్ మండలిలోని మెజారిటీ కాంగ్రెస్ ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకుంది. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిపై బీఆర్‌ఎస్ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టనున్నారన్న వార్తలు రావడంతో కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తమైంది. మండలి ఛైర్మన్ పై బీఆర్‌ఎస్ అవిశ్వాస తీర్మానం పెడితే ఆ పార్టీకి ఉన్న సంఖ్యా బలంతో తేలికగా నెగ్గుతుంది. సభలో బీఆర్‌ఎస్ ఆధిపత్యాన్ని గండి కొట్టేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష వైపు మొగ్గు చూపుతోంది. బీఆర్‌ఎస్ నుంచి 14 మంది ఎమ్మెల్సీలను చేర్చుకుంటే మండలిలో కాంగ్రెస్ సంఖ్యాబలం 20కి చేరుకుంటుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. దీంతో బిఆర్‌ఎస్‌కు చెక్ పెట్టవచ్చని అనుకుంటున్నారు.

# ఐటిఐలలో ఇక ఆధునిక శిక్షణ



హైదరాబాద్, ప్రస్తుతం ఐటీఐల్లో విద్యార్థులకు నేర్పించే నైపుణ్యాలు ఉపయోగం లేకుండా పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. 50 ఏళ్ల నాటి నైపుణ్యాలను ఐటీఐల్లో నేర్పిస్తున్నారని, అప్ గ్రేడ్ కావాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామని ప్రకటించారు. ఇందుకోసం టాటా సంస్థ సహకారం తీసుకుంటున్నామని వెల్లడించారు. విద్యార్థులు, నిరుద్యోగులను నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని వివరించారు. తన ఆలోచనల నుంచి వచ్చిందే ఏటీసీ సెంటర్స్ అని పేర్కొన్నారు. మేం పాలకులు, మీరు బానిసలు అనే ఆలోచన లేదు. మేం సేవకులం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 40 లక్షల మంది యువతీ యువకులు ఉపాధి లేక రిక్రూట్‌మెంట్ బోర్డుల చుట్టూ తిరుగుతున్నారు. సర్టిఫికెట్ ఉంటే సరిపోదు సాంకేతిక నైపుణ్యం ఉండాలి. సాంకేతిక నైపుణ్యం ఉంటే ఉపాధి లభిస్తుందని విశ్వసిస్తానని అన్నారు. సర్టిఫికెట్స్ జీవన ప్రమాణాలు పెంచవు. గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్లకుండా ప్రభుత్వం ఉపాధి గ్యారంటీ ఇస్తుంది. టాటా సంస్థ సహకారంతో సాంకేతిక నైపుణ్యాల కోసం రూ.2,324 కోట్లతో 65 ఐటీఐలు ఐటీసీలుగా మారుస్తున్నాం. విద్యార్థుల శిక్షణ కోసం ముందుకు వచ్చిన టాటా యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఐటీ రంగంలో ప్రపంచంలో తెలుగు వారు పోటీ పడుతున్నారు. మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడమే మా బాధ్యతని అన్నారు. రాష్ట్రంలో గల 65 ఐటీఐలను అధునాతనంగా తీర్చిదిద్దుతాం. నైపుణ్యాలను నేర్పించి నిరుద్యోగులకు భరోసా కల్పిస్తాం. విద్యార్థిని విద్యార్థులు ఐటీఐల్లో చేరాలి. ఈ శాఖ తన వద్ద ఉంటుంది. నేనే స్వయంగా పర్యవేక్షిస్తా. ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తా అని' సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో ఐటీఐ స్కిల్ డెవలప్‌మెంట్ అప్ గ్రేడేషన్ ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టాటా టెక్నాలజీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మార్చాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప కాలిక కోర్సుల్లో శిక్షణ అందిస్తారు. గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందుతారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.2,324.21 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.307.96 కోట్లు (13.26 శాతం) కాగా టీటీఎల్ వాటా రూ.2016.25 కోట్లు (86.74). ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయి. అలాగే ఈ ఏటీసీలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి. ఏటీసీల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి టీటీఎల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. ఏటీసీలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందజేస్తాయని అధికారులు తెలిపారు.

# హ్యాట్రిక్ విజయంతో మరోమారు ప్రధానిని చేశారు



వారణాసి,గంగా మాత తనను దత్తత తీసుకుందని, అందుకే తాను వారణాసివాసుల్లో ఒకరినయ్యానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కాశీ ప్రజలు తనను ఎంపీగా ఎన్నుకోవడమే కాకుండా వరుసగా మూడోసారి ప్రధానిని చేశారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం ప్రజాస్వామ్య దేశాల్లో మాత్రమే సాధ్యమన్నారు. 60 ఏళ్ల క్రితం ఇది జరిగిందని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇప్పుడు సాధించిన హ్రాట్రిక్ సాధించలేదని చెప్పారు.ఎప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను పండిచేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి వారణాసి ఎంపీగా మోదీ గెలిచిన తర్వాత తన నియోజకవర్గంలో మంగళవారంనాడు తొలిసారి పర్యటించారు. పీఎం-కిసాన్ పథకం కింద 17వ విడతగా రూ.20,000 కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, వికసత్ భారత్‌కు రైతులు, యువత, మహిళా శక్తి, పేదలు నాలుగు కీలక స్తంభాలని, తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులు, పేదలకు సంబంధించిన అంశంపైనే తొలి నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలను ప్రధాని ప్రశంసిస్తూ, 60 ఏళ్లలో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలో రావడం ఇదే మొదటిసారని చెప్పారు. ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు పాల్గొన్నారు, ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్న రికార్డు ఇదని చెప్పారు. ఈ సంఖ్య దాదాపు అమెరికా జనాభాతో సమానమని అన్నారు. భారత ప్రజాజ్వామ్యం పటిష్టత యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేసిన వారణాసి ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆసాధరణ తీర్పునిచ్చారని కొనియాడారు. ప్రపంచంలోనే భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడేందుకు వ్యవసాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని మోదీ అన్నారు. సదుద్దేశం, పట్టుదల, రైతుల సంక్షేమానికి పాటుపడటం ద్వారా ఇది సుసాధ్యమని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, వ్యవసాయ ఎగుమతుల్లో ఎదురులేని స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్యాకేజీ ఫుడ్ గ్లోబల్ మార్కెట్‌లో ఇండియాను తిరుగులేని స్థాయికి తీసుకువెళ్లాలని, ప్రపంచంలో ప్రతి డైనింగ్ టేబుల్ వద్దకు మన భారతీయ ఫుడ్ ప్రొడక్ట్‌ను తీసుకువెళ్లాలన్నదే తన కల అని చెప్పారు. రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎం-కిసాన్ సమ్మాన్‌నిధి' 17వ విడత నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసిలో మంగళవారం నిర్వహించిన 'పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో విడుదల చేశారు. దీంతో దాదాపు 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2వేలు చొప్పున రూ.20 వేల కోట్లు జమ కానున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో విజయం, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారణాసిలో మోదీ పర్యటించడం ఇదే తొలిసారి. నరేంద్ర మోదీ ఈనెల 9వ తేదీన వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజు పీఎంవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన.. 'పీఎం కిసాన్' 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపైనే తొలి సంతకం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి ఈ పథకం అమలు చేస్తోంది. దీనికింద అర్హులైన రైతులకు ఏటా మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తోంది.

# తప్పులను సమర్థించుకుంటున్న కెసిఆర్



హైదరాబాద్, కేసీఆర్ చేసిన తప్పులను సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం ఆరోపించారు. భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్లు, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఎదుట ఆయన హాజరయ్యారు. హైదరాబాద్ లోని బీఆర్కే భవన్‌లోని కమిషన్ కార్యాలయానికి కోదండరాంతో పాటు విద్యుత్ శాఖ అధికారి రఘు వచ్చారు. వారిద్దరి నుంచి కమిషన్ వివరాలు అడిగి తెలుసుకుంది. ఛత్తీస్‌గఢ్ తో 2000 మెగావాట్లకు ఒప్పందం చేసుకుంటే 200 మెగావాట్లు కూడా రాలేదని కాంపిటేటివ్ బిడ్డింగ్ కు వెళ్లుంటే రేట్లు తగ్గేవని.. ఎంవోయూ ద్వారా ముందుకెళ్లారని ఇది అనుమానించదగ్గదేనని కోదండరాం కమిషన్‌కు తెలిపినట్లుగా తెలుస్తోంది. ఛత్తీస్ గఢ్ తో కరెంట్ కొనుగోళ్లు, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్లపై గతంలో అఫిడవిట్ వేశామని కోదండరాం మీడియాకు తెలిపారు. అందుకు సంబంధించిన ఆధారాలను కమిషన్ ముందు ఉంచామన్నారు. ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించా లన్నారు. అభివృద్ధి అంటే ఒకరిద్దరికి లాభం చేయడం కాదన్నారు. గత ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్ల ట్రాన్స్‌కో, జెన్‌కోలకు రూ.81 వేల కోట్ల అప్పులు అయ్యాయన్నారు. గత ఏడాది వరదలు వస్తే భద్రాద్రి ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాల్సి వచ్చిందన్నారు. భవిష్యత్తులో గోదావరి వద్ద నీటి మట్టం పెరిగితే భద్రాద్రి ఎ÷-లాంటును కాపాడుకోగలమా? అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తాయన్నారు. ఆ తప్పిదాలపై క్రిమినల్ చర్యలకు వెనుకాడవద్దని సూచించారు. అందరూ కూడా చట్టం ప్రకారమే నడుచుకోవాలని స్పష్టం చేశారు. మరోవైపు పవర్ కమిషన్ విచారకు సంబంధించి కేసీఆర్ పంపిన లేఖపై పవర్ కమిషన్ చైర్మ సమీక్ష చేపట్టారు. భద్రాద్రి యాదాద్రి థర్మల్ పవర్ ఎలాంట్ అంశాల్లోని కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారన్న కమిషన్ కేసీఆర్ చెప్పిన విషయాలను నిపుణుల కమిటీతో చర్చిస్తారు. వాస్తవాలపై ప్రతినిధులని కూడా వివరాలు అడుగనున్న కమిషన్ నేడు చర్చ అనంతరం దాని అనుగుణంగానే తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఈ కమిషన్ తీరుపై కేసీఆర్ ఆగ్రహంగా ఉన్నారు. విచారణ అర్హత లేదంటున్నారు. అయితే జస్టిస్ నరసింహారెడ్డి మాత్రం ఎవరి అభిప్రాయాలు వారు చెప్పే అవకాశం ఉందన్నారు.

### తప్పు చేసిన పోలీసులకు శిక్ష తప్పదు

మెదక్,బీఆర్‌ఎస్ నేతల మాటలు విని ఫోన్ ట్యాపింగ్‌లో పట్టుబడ్డ కొందరు పోలీసులు జైల్లో ఉన్నారని .. తప్పుడు పనులు చేసిన పోలీసులను కూడా అక్కడికే పంపుతామని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడ్డ వారు శిక్ష అనుభవించక తప్పదన్నారు. మెదక్‌లో ఇటీవల జరిగిన అల్లర్లలో అరెస్టై మెదక్ సబ్ జైల్లో ఉన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను రఘునందన్ రావు పరామర్శించారు. రెండు రోజుల క్రితం జరిగిన మెదక్ ఘటనలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని తెలంగాణ డీజీపీ రవికుమార్ గుప్తాను డిమాండ్ చేశారు. ఐజీ రంగనాథ్ అత్యుత్సాహం చూపుతున్నారని వార్నింగ్ ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఏ గతి పట్టిందో మెదక్ పోలీసులకు అదే గతి పడుతుందని.. తాను ఎవరికి బయపడనని హెచ్చరించారు. హిందువులకు ఓ నీతి ..ముస్లింలకు ఓ నీతిలా పోలీసులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

# ముఖం చాటేసిన జస్టిస్ నర్సింహారెడ్డి



హైదరాబాద్,బీఆర్కేభవన్‌లోని విచారణ కమీషన్ కార్యాలయానికి మంగళవారం ఉదయం 11 గంటలకు జస్టిస్ నర్సింహారెడ్డి చేరుకున్నారు. ప్రొఫెసర్ కోదండరాం, విద్యుత్తు జేఏసీ నేత రఘు కమీషన్ ముందు హాజరైన మ. 12:33 గంటల ప్రాంతంలో విచారణ ముగిసింది.

న్యాయమూర్తి నర్సింహారెడ్డి మీడియా తో మాట్లాడతారనుకొని ప్రతినిధులంతా కమీషన్ కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్ సంధించిన న్యాయమూర్తి నర్సింహారెడ్డి సూచించారు. అప్పుడే కమీషన్ ఉండొద్దని పోలీసులు సూచించారు. మీడియా ప్రతినిధుల వాగ్వాదంతో పోలీసులు శాంతించారు. ప్రొఫెసర్ కోదండరాం, రఘు బయటికొచ్చి మీడియాతో మాట్లాడారు. ఆ వెంటే ఒకటిన్నర గంటల ప్రాంతంలో న్యాయమూర్తి ఎల్ నర్సింహారెడ్డి సైతం మీడియాతో మాట్లాడకుండా వెళ్లిపోయారు. ఎప్పుడు మీడియాతో మాట్లాడేందుకు ఉత్సుకత చూపే ఆయన ఇలా ముఖం చాటేసి వెళ్లడమేంటని మీడియా ప్రతినిధులు గుసగుసలాడటం కనిపించింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com